# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn., Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J.Staff Council Vide G.O.Ms.No. 287 GAD Dt. 09.07.1997

**(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)**

Chennupati Bhavan, Gaganmahal Road No.7, Domalguda, Hyderabad-29; Ph .No: 27677242 Fax No: 27650366. email: utftelangana2014@gmail.com

**సర్క్యులర్ నెం. 02/2015** **తేది.24.02.2015**

**కామ్రేడ్స్ !**

STFI 6వ మహాసభలు రాజస్థాన్ రాష్ట్రం శ్రీగంగానగర్‌లో ఫిబ్రవరి 15-17 తేదీలలో విజయవంతంగా నిర్వహింపబడినాయి. మనరాష్ట్రం నుండి 25మంది ప్రతినిధులు, 6గురు పరిశీలకులుగా హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్.దుర్గాభవానిTSUTF పక్షాన చర్చలలో పాల్గొన్నారు. చివరి రోజు నిర్వహించిన ఎన్నికలలో అభిజిత్ ముఖర్జీ (బెంగాల్) అధ్యక్షునిగా, సి.ఎన్.భారతి (హర్యానా) ప్రధాన కార్యదర్శి ఎన్నికయ్యారు. మనరాష్ట్రం నుండి ఎన్.నారాయణ, ఎం.సంయుక్త ఉపాధ్యక్షులుగా, సిహెచ్.రవి కేంద్ర కార్యవర సభ్యునిగా, ఎ.నర్సిరెడ్డి జనరల్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికయ్యారు.

STFI మహాసభ కొన్ని ముఖ్యమైన తక్షణ కర్తవ్యాలను అమలు జరపాలని పిలుపునిచ్చింది. అవి

1. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి రు.2.5 లక్షలనుండి రు.5 లక్షలకు పెంచాలని, పొదుపు పథకాలపై ఇచ్చే టాక్స్ రిబేట్‌ను రు.1.5లక్షలనుండి రు.3 లక్షలకు పెంచాలని, ఇంటి అద్దె అలవెన్సును టాక్స్ నుండి మినహాయించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ఆర్థికమంత్రికి మెమోరాండమ్, ఇ-మెయిల్, లేఖలద్వారా ఫిబ్రవరి 26వరకు క్యాంపైన్ నిర్వహించాలి.

   సంబంధిత ప్రొఫార్మా పంపుతున్నాము. వెంటనే వీలైనంత ఎక్కువ మంది ఉపాధ్యాయులతో, మండల శాఖలతో ఇ-మెయిల్స్ పెట్టించండి, లేఖలు పోస్ట్ చేయించండి. కేంద్ర ఆర్థిక మంత్రి ఇ-మెయిల్ ఐడి ajaitley@sansad.nic.in

2. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలి.

   TSUTF మహిళా విభాగాలను యాక్టివేట్ చేసి, మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలని గత సర్క్యులర్‌లోనే తెలియజేసి ఉన్నాము. తక్షణమే తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాము.

3. మార్చి 20న బెంగాల్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘీభావ దినంగా పాటించాలి. బెంగాల్‌లో మమత బెనర్జీ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నది. తృణమూల్ గుండాలు వామపక్ష మద్దతుదారులైన ఉపాధ్యాయులు, ఉద్యోగులపైన దాడులు, దౌర్జన్యాలు సాగిస్తున్నారు. గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొన్నది. బెంగాల్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అండగా నిలవాలని STFI నిర్ణయించింది. మార్చి 20న దేశవ్యాప్తంగా సంఘీభావదినం పాటించాలని పిలుపునిచ్చింది. ఆరోజు కరపత్రాలు పంపిణీ చేసి మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించాలి.

4. విద్య ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా వచ్చే 6నెలల కాలంలో మండల స్థాయినుండి జాతీయ స్థాయివరకు నిర్దిష్టమైన క్యాంపైన్ నిర్వహించాలి.

   పై కర్తవ్యాలతోపాటు మన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో 08.01.15నాడు నిర్ణయించుకొన్న కర్తవ్యాల అమలుకు కృషి చేయాలని కోరుతున్నాము.

5. **వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ చందాలు:-**

   వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ చందాల చేర్పింపు కొరకు జనవరి 19 నుండి ఫిబ్రవరి 18 వరకు క్యాంపైన్ నిర్వహించాలని ఫిబ్రవరి 5, 6 తేదీలలో ప్రత్యేక క్యాంపైన్ నిర్వహించాలని

నిర్ణయించుకున్నాము. ఈనిర్ణయం పాక్షికంగానే అమలు జరిగింది. ఇప్పటి వరకు ఖమ్మం 680, మహబూబ్‌నగర్ 500, నల్లగొండ 342, మెదక్ 105, హైదరాబాద్ 89, కరీంనగర్ 38, రంగారెడ్డి 6, ఆదిలాబాద్ 0, నిజామాబాద్ 0, ఇతరములు 4 మొత్తం 1768 చందాలు రాష్ట్ర కేంద్రానికి చేరినవి గతనెలలో ముగిసిన చందాలు పోగా ప్రస్తుతం మన సర్క్యులేషన్ 7700గా ఉన్నది. మనం అనుకున్న 10,000 చందాల లక్ష్యానికి చాల దూరంలో ఉన్నాము. కదలని జిల్లాలు కదిలి, కదలని శాఖలను కదిలించి అన్ని జిల్లాలలో 2 రోజుల పాటు ప్రత్యేక క్యాంపైన్ నిర్వహిస్తే మన లక్ష్యాన్ని సునాయాసంగా అధిగమించగలము.

6. **విద్యాయాత్ర:-** జనవరి 27 నుండి ఫిబ్రవరి 2 తేదీ వరకు రెండవదశ విద్యాయాత్ర వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలలో విజయవంతమైంది. మిగిలిన జిల్లాలలో కూడా మార్చి నెలలో నిర్వహించేందుకు సిద్ధం కావాలి.
7. నిర్ణీత ప్రొఫార్మాలో సభ్యత్వ జాబితాలు, కౌంటర్‌ఫైల్స్ రాష్ట్ర కేంద్రానికి తక్షణమే పంపించాలి. పదేపదే కోరుతున్నప్పటికీ ఏ జిల్లా నుండి ఇంకా పూర్తి స్థాయిలో జాబితాలు రాలేదు.

**ఇతర విషయాలు**

1. పిఆర్‌సి జి.ఓ. 1,2 రోజుల్లో వెలువడవచ్చు. 01.07.2013 నుండి నోషనల్, 02.06.2014 నుండి ఆర్థిక ప్రయోజనం, 01.03.2015 నుండి నగదు చెల్లింపు అనే విధంగా ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఫైల్ ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉన్నది.
2. ఎయిడెడ్ జీతాలు, బకాయిల కొరకు వివిధ జిల్లాల నుండి వచ్చిన రిక్వైర్‌మెంట్ ఆధారంగా సి & డిఎస్‌ఇ, ప్రభుత్వానికి రాస్తున్నారు. సకాలంలో బడ్జెట్ విడుదల చేయించేటందుకు కృషి చేస్తాము.
3. రిటైరైన ఉపాధ్యాయుల హెచ్‌పిఎల్ ఎన్‌క్యాష్‌మెంట్ అనుమతి కొరకు ఆర్థికశాఖ కోరిన వివరాలను విద్యాశాఖనుండి ఆర్థికశాఖకు పంపించారు. సానుకూల ఉత్తర్వులు వస్తాయని భావిస్తున్నాము.
4. పోలవరం ముంపు మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులను స్థానికత ఆధారంగా ఖమ్మం జిల్లాలోని ఇతర మండలాలకు బదిలీ చేసేటందుకు ప్రభుత్వం అంగీకరించినట్లు సమాచారం.

**ఉద్యమాభివందనములతో**

Ch. Ravi

**(చావ రవి)**
ప్రధానకార్యదర్శి